సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 6 । అక్టోబర్ । 2024 । పేజీలు : 18



# గాయత్రి మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

**అమ్మ వారిని దర్శించుకున్న ఐఏఎస్ గిరిజా శంకర్, సిఐఎస్ఎఫ్ డిఐజి అపరాజిత**

2 లో





# ఒక్కటే కార్డు..!

- రేషన్, హెల్త్ ప్రొఫైల్, వెల్ఫేర్ స్కీమ్‌ల కోసం
- ప్రభుత్వ పథకాలన్నింటికి ఇదే ప్రామాణికం
- వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి ఒక్కో నంబర్
- వివరాలు సేకరిస్తున్న ప్రత్యేక బృందాలు
- ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన డిజిటల్ సర్వే

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 05: ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉండాలనే విధానంపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈనెల 3 నుంచి 8 వరకు డిజిటల్ సర్వే ను ప్రత్యేక బృందాలతో నిర్వహిస్తున్నారు. రేషన్, వైద్యారోగ్య, హెల్త్ ప్రొఫైల్

మిగతా 2లో..









# ఒక్కటే కార్డు...!

మొదటి పేజీ తరువాయి..

కార్డుగా సంక్షేమ పథకాలకు అర్హత కలిగినదిగా దీన్ని భావించేలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు వ్యవస్థను అమలులోకి ప్రభుత్వం తీసుకరానుంది. ఇక పైన ప్రభుత్వ పర్వంగా ఏ వెల్ఫేర్ స్కీమ్ ద్వారా లబ్ది పొందాలన్నా ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉండటం తప్పని సరిగా షరతు పెట్టనున్నది. ఒకే కార్డుతో సంక్షేమ పథకాలు,ప్రభుత్వసేవలు అందంచా లని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేయనుంది. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి ప్రత్యేక నంబర్‌తో కూడిన స్మార్ట్ కార్డు అందిం చనుంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి సర్వే ప్రారంభం చగా ఈనెల 8 వరకు సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే సర్వే బృందాలు వివరాలు సేకరిస్తున్నారు.

ఒక్కొక్కరికి ఒక్కో నంబర్....

ఈ నెల 3 నుండి ప్రారంభమైన సర్వేలో కుటుంబ సభ్యులకు అందరికి కలిపి ఒక డిజిటల్ నంబరు ఇవ్వనున్నారు. అయితే ఇది వరకే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలు ఉండగా వాటి ఆధారంగా చేసుకొని సర్వే చేపట్టారు. అందులోని వివరాలు మరోసారి పరిశీలిస్తున్నారు. ఆధార్, మొబైల్ నంబర్లతో పాటు ఒక వేళ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోయినా, మహిళలు పెళ్లి తరువాత అత్తారింటికి వెళ్లినా ఇతర సమాచారం ఏదైనా అప్డేట్ చేస్తూ ఉన్న వివరాలు మాన్యవల్ గా సేకరిస్తున్నారు. అలాగే వ్యక్తిగతంగా ప్రతి ఒక్కిరికి వేరువేరుగా ఒక్కో డిజిటల్ నంబరు ఉండనుంది. ఒక్కొక్క బృందాన్ని ఏర్పాటు చేసి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. దసరా నాటికి లబ్దిదారులకు కార్డులు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు.



## అన్నపూర్ణాదేవిగా

## పూజలు అందుకున్న అమ్మవారు

నెక్కొండ అక్టోబర్ 05:నెక్కొండ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శనివారం అన్నపూర్ణ దేవి రూపంలో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి, ఆలయంలో కొలువు దీరిన దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రావన్ శాస్త్రి, అనుముల గోపాల కృష్ణమూర్తి లు నిత్య పూజ చేశారు. బిఆర్ఎస్ నాయకులు, సీనియర్ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ , మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మానస దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ విగ్రహ దాతలు మార్త రాజు- రజిత దంపతులు ,మాలాదారులు దుగ్యాల అఖిల్‌బల ఆదిత్య,గుండం ప్రశాంత్ , శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు పొక్కుల ధనిష్ట మోడెం రాహుల్ ,బన్నీ , సాహిత్ రాఘవేంద్ర, అన్ను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

దుగ్గొండి అక్టోబర్ 5 మేజర్ న్యూస్ ): మండలంలోని గుడి మహేశ్వరం గ్రామానికి చెందిన 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మండల ఉపాధ్యక్షులు కూర తోట సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి నాయకులు ఆహ్వానించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఇంగోలి రాజేశ్వరరావు, ఆ పార్టీ అధ్యక్షుడు కూరతోట రామస్వామి, చైర్మన్ బట్టు పైడితదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



చిట్యాల, అక్టోబర్ 5 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి శ్రీదేవి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు, లెక్చరర్లతో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ శ్రీదేవి, లెక్చరర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని రాబోయే తరాల కోసం బతకమ్మ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఆట పాటలతో హోరెత్తించారు. కళాశాలకు నేటి రోజు ఆఖరు పని దినంగా ఈ నెల 6 నుండి 13 వరకు దసరా సెలవులు ఉంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయత్రి మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

హనుమకొండ, అక్టోబర్ 05, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారు శనివారం గాయత్రిమాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్న వ రాత్రులు శనివారంనాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకు లు అమ్మ వారిని గాయత్రి మాతగా అలంకరించారు. సాయంకాలం మహిష మర్దిని దుర్గా క్రమంలో ఆరాధించి గజవాహన సేవ నిర్వహించారు. అమ్మ వారిని ఐఎఎస్ గిరాజ శంకర్, సిఐఎస్ఎఫ్ అపరాజిత తదితరులు అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం వారికి ఆలయ ఈవో శేషు భారతి అమ్మ వారి శేష వస్త్రములు అందచేశారు.







# గణపసముద్రం కట్ట అభివృద్ధికి అడుగులు

**రూ. రెండు కోట్లకు పైగా నిధులతో**

**సుందరీ కరణ సిసి రోడ్డు నిర్మాణం**

**రెండో విడతలో మరిన్ని నిధుల కేటాయింపు**

**కాటేజీల నిర్మాణానికి పర్యాటక శాఖ కసరత్తు**

గణపురం అక్టోబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: గణపసముద్రం సరస్సు కట్ట సుందరీకరణకు ప్రభుత్వం నడుం బిగించింది మొదటి విడత రూ. రెండు కోట్లకు పైగా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణప సముద్రం సరస్సు కట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా హనుమాన్ నగర్ వడ్డెర కాలనీ నుండి మైసమ్మ గుడి వరకు కట్టపై భారీ సిసి రోడ్డు నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే



రెండో విడత కట్టపై రెయిలింగ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. పర్యటక శాఖ కూడా కట్టపై సాధ్యాసాధ్యాలను బట్టి కాటేజీల నిర్మాణానికి కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుతం పనులను ఐబి ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. రాబోయే రోజుల్లో గణపసముద్రం సరస్సు కట్ట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేద బడుగు బలహీనర్గాల సేవలను అందించిన నేత గడ్డం వెంకటస్వామి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): పెద,బడుగు బలహీనర్గాల సేవాలను అందించిన నేతస్వర్గీయ గడ్డం వెంకట స్వామి,(కాక 95 వ జయంతి ) కార్యక్రమం శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆయన చిత్రా పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్బగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర, మంత్రిగా ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, పెద, బడుగు బలహీనర్గాలు, అందరికీ సేవలందించారనీ తెలిపారు.ఈ జయంతి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిఎఓ విజయ నిర్మల, కలెక్టరేట్ పర్యవేక్షకులు బాలకిషన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటస్వామి రాజకీయ జీవితం ఎంతోమందికి ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: గడ్డం వెంకటస్వామి నిస్వార్ధంగా ప్రజా సేవకు అంకితమై తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ జి.వెంకటస్వామి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నేటి తరాలకు అస్త్రశమని తెలిపారు. స్వర్గీయ జ. వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పని చేశారని, ప్రజలకు విశేష సేవలు అందించారని ఆయన త్యాగం, అంకితభావం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఏడి కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏఓ ఖాజా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) కొమ్మాల గ్రామానికి చెందిన మామునూరు శ్రీనివాస్ ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అల్లం మర్రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని రాజు కుమార్ అందచేశారు.ఈ కార్యక్రమంలో గోనె మల్లారెడ్డి, మాదాసి రాంబాబు, కేలూతు స్వామి, దునికి కొమురయ్య, ఎడ్ల బాబు,వాంకుడోతు తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఈర్ల ప్రవీణ్,కడారి రాజు,సాయిలు ప్రభాకర్, రాజయ్య,జన్ను రమేష్, నాగారం స్వామి,మరుకాల మోహన్, మామునూరు స్వామి, కన్నబోయిన ప్రవీణ్,ఎడ్ల రామచంద్ర ,అశోక్ ,రవి పాల్గొన్నారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత నమోదు



ఆత్మకూరు సెప్టెంబరు 05, సూర్య న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్రా జిల్లా పార్టీ ఆదేశానుసారం శనివారం ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామంలో నరేంద్ర మోడీకి మద్ధతుగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు బలవంతుల రాజు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తికేంద్ర ప్రముక్ ఓబీసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్ ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి ఆచార్య , బీజేపీ సీనియర్ నాయకుడు బొల్లపెల్లి రాజు గౌడ్ సర్ధార్, పవన్, పాల్గొన్నారు.

## చంద్ర గంట అలంకారంలో దర్శనమిస్తున్న భ్రమరాంబికా దేవి అమ్మవారు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ ( 5) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు మూడవ రోజు చంద్రఘంట అలంకారములో భక్తులకు నాలుగు గంటల ముప్పై నిమిషాల నుండి అమ్మవారు దర్శనం ఇవ్వడం జరుగుతుంది. నిత్యాహ్నికము, చాక్రోపనిషత్ పారాయణము,శ్రీ చక్రార్చన, త్రిశతి,మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ , విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



గణపురం అక్టోబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3,వ రోజు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణ రూపంలో దర్శనమిచ్చారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెలుమళ్ళ సంపత్ స్వరూప ధంపతులు మామిండ్ల కిష్టాసామి విజయ దంపతులు తిరుణహరి కేశవమాధవ్ వృషప్రియ దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## జాతీయస్థాయి జూడో పోటీలో దీపికకు కాంస్య పథకం

### అభినందించిన డీఈవో వాసంతి

### భారత జూడో సమైక్య కోశాధికారి కైలాష్ యాదవ్



గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): గుజరాత్ రాష్ట్రంలోని మైసాన ప్రాంతంలో జరుగుతున్న 68వ జాతీయస్థాయి జూడో పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి హన్మకొండ జిల్లా మడికొండకు చెందిన విద్యార్థిని, క్రీడాకారిణి గుగులోతు దీపిక కాంస్య పథకం సాధించింది. తెలంగాణ రాష్ట్రంలోని మడికొండ సాంఘిక గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న దీపిక 68వ జాతీయస్థాయి జూడో పోటీలో నాలుగు సార్లు గెలుపొంది,ఐదవ సారి జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ క్రీడాకారిణి తో ఓటమిపాలై,హర్యానా క్రీడాకారిణి హోరాహోరిగా జరిగిన మ్యాచ్ లో గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి కాంస్య పథకం అందించింది.ఈసందర్భంగా క్రీడాకారిణి దీపిక మాట్లాడుతూ జూడో క్రీడాకారులకు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి,కోచ్ నాగరాజు,పిడి పద్మ ,పిఈటి సరిత ఎంతో ప్రోత్సహించారని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా జూడో పోటీలో కాంస్య పథకం సాధించిన దీపికకు,కొచ్ నాగరాజును జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వాసంతి , భారత జూడో సమైక్య కోశాధికారి బైరబోయిన కైలాష్ యాదవ్, హన్మకొండ జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి దస్రు నాయక్ ,హన్మకొండ జిల్లా వ్యాయమ ఉపాధ్యా సంఘం అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జూడో సంఘం బాధ్యులు దుపాకి సంతోష్ కుమార్,కోచ్ లు, జూడో సీనియర్ క్రీడాకారులు, క్రీడ అభిమానులు చరవాణి (సెల్ ఫోన్) ద్వారా క్రీడాకారులకు, కోచ్ నాయకపు నాగరాజు కు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చందన

### అభినందించిన విజ్ డమ్ హై స్కూల్ యాజమాన్యం



నర్సంపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థిని ఏ చందన వరంగల్ లోని పైడిపల్లి గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించిన అండర్-17 ఎస్జీ ఎఫ్ఐ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో రాణించినందుననారాయణపేట జిల్లా లోని కోస్గి గవర్నమెంట్ పాఠశాలలో ఈ నెల 6 న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సెక్రటరీ సారంగపాణి, హ్యాండ్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గ్రేస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికై నర్సంపేట ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్,ఫహీం సుల్తానా, కోచ్ ప్రశాంత్ కుమార్, పిఈటీలు రియాజ్, రాజేష్, పృధ్వి, ఉపాధ్యాయులు విద్యార్థులు చందన కు శుభాకాంక్షలు తెలిపారు

## ఆదివాసి విలువిద్యను ఒలింపిక్స్ లో చేర్చాలి

**ఆదివాసీ మహిళా మంత్రి సీతక్క చొరవ చూపాలి**

**గుగ్రం రఘు - ఆదివాసీ తోటి తెగ**

**ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు**



గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)ఆదివాసీ డీఎన్ఏ లోనే ఇమిడి ఉన్న ఆర్చరీ (విలువిద్య) క్రీడను స్పోర్ట్స్ హబ్ లో చేర్చాలని ఆదివాసీ తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగ్రం రఘు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలంపిక్ పథకాలే లక్ష్యంగా స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చి స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయడం శుభపరిణమమని,ఆదివాసీ డీఎన్ఏ లోనే ఇమిడి ఉన్న ఆర్చరీ (విలువిద్య) క్రీడను చేర్చకపోవడం మా ఆదివాసీ లను చిన్నచూపు చూడటమేనని అన్నారు.ఒక ఆదివాసీ బిడ్డ మహిళ మంత్రి గా ఉన్న ప్రభుత్వంలో ఆదివాసీల విలువిద్య క్రీడకు విలువ దక్కపోవడం అతిబాధాకరం,అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఒక క్యాబినెట్ హోదా లో ఉన్న ఆదివాసీ మహిళా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్ళి ఆదిమ తెగల విద్య అయినా విలువిద్య క్రీడను స్పోర్ట్స్ హబ్ లో చేర్చుటకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసీ పిల్లలకు చేయూత నిస్తే ఒలింపిక్స్ లో రాష్ట్ర ఖ్యాతి నీ నిలబెడుతారని,స్పోర్ట్స్ హబ్ లో ఈ విద్య ను కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి : సి ఐ శ్రీనివాస్



ఏటూరు నాగారం అక్టోబర్ 4.. మేజర్ న్యూస్ సూర్య: హోప్ స్వచ్ఛంద సంస్థ మంగపేట వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఏటూరు నాగారం సి ఐ శ్రీనివాస్ శనివారం రోజున ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని, క్రీడల తో స్నేహ సంబంధాలు పెంచుకోవచ్చని తెలిపారు.హోప్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం గా పూర్తి అవడానికి క్రీడాకారులు సహకరించాలని కోరారు.హోప్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రజల కి ఉపయోగ పడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్,ఏటూరు నాగారం, మంగపేట యస్ ఐ లు తాజుద్దీన్, టి వి ఆర్ సూరి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యూబ్ ,మండల అధ్యక్షులు చిట్టమట రఘు జిల్లా కో ఆప్షన్ మెంబెర్ వాలియాబీ సలీం ,హోప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ,ఉపాధ్యక్షులు మినహాజ్ ,హోప్ సభ్యులు ప్రశాంత్ ,రవితేజ ,రియాజ్ ,అన్వార్ ,షారు ,ఇర్ఫాన్ ,తరుణ్ ,షహీద్ సుమన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

## ఉప్పరపల్లిలో దోమల మందు పిచికారి



చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో దోమల మందును శనివారం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలోని మురికి గుంతలలో కూడా దోమల మందును పిచికారి చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది వెంకట్ రెడ్డి, రమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ దేవికి పూజలు చేసిన భక్తులు

నర్సంపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణంలోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం మూడవరోజు అత్యంత వైభవంగా నిర్వహించారు.శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న దేవి కి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ ,తాళ్లపల్లి కళ్యాణి ,మామిడాల యాదమ్మ ,మామిడాల కవిత, అదర్ సండే రమాదేవి ,కోలా పద్మ, రావిళ్ళ పద్మజా, ఉదయగిరి లక్ష్మి ,వేముల సునిత ,శ్రీరాముల స్వరుప, రాళ్ళబండి సరోజన ,సూత్రపు సరిత, శేర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాల నిర్వహణ కోసం 20వేల రూపాయల విరాళం



గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కొమ్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల నిర్వహణ, పూజా సామాగ్రి కోసం కాంగ్రెస్ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 20,000 రూపాయలను పంపగా అల్లం మర్రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని రాజు కుమార్ నిర్వాహకులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో గోనెమల్లారెడ్డి, మాదాసిరాంబాబు,కేలూతు స్వామి,దునికి కొమురయ్య, ఎడ్ల బాబు,వాంకుడోతు తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఈర్ల ప్రవీణ్,కడారి రాజు,సాయిలు ప్రభాకర్, రాజయ్య,జన్ను రమేష్, నాగారం స్వామి, మరుకాల మోహన్,మామునూరు స్వామి, కన్నబోయిన ప్రవీణ్, ఎడ్ల రామచంద్ర,అశోక్,రవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకం పై ముగిసిన శిక్షణ శిబిరం



వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య: ఖిలా వరంగల్ మండలం మామునూర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం,పి .వి. నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం లో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి,హైదరాబాదు వారి సౌజన్యంతో రెండవ విడత వ్యాధి నిర్ధారణ మరియు చేపల ఆరోగ్య నిర్వహణపై ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా మత్స్య అధికారి నాగమణి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ శిక్షణ సిబిరంలో తెలంగాణ ప్రభుత్వ మత్స్య శాఖ రైతులకు చేపడుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న రైతులకు,యువకులకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది.అనంతరం డాక్టర్ . సి.హెచ్. సౌమ్య, మాట్లాడుతూ చేపల పెంపకంలో మెరుగైన ఆరోగ్య యాజమాన్య పద్ధతులను పాటించి అధిక లాభాలు పొందాలని రైతులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు జి.గణేష్,శశాంక్,సాయికిరణ్ మత్స్యకార రైతులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ పై ట్రోల్స్ ఆపండి

### కొండా వీరాభిమాని బొల్లం శివ



గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మంత్రి కొండా సురేఖ బేషరతుగా తమ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకున్నప్పటికి ,సోషల్ మీడియా,కొన్ని టీవీ చానెల్స్ డిబేట్ లు నిర్వహిస్తూ కొండా సురేఖను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నరని ధర్మారంకు చెందిన కొండా వీరాభిమాని,కాంగ్రెస్ నాయకులు బొల్లం శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతుల గురించి ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరికి తెలుసని,మంచితనానికి మానవ రూపం, మానవత్వానికి నిలువుటద్ధం,ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన నాయకులు కొండా దంపతులని అన్నారు.ఒక గ్రామస్థాయిలో వార్డు మెంబర్ నుండి ఎంపీటీసీ నుండి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ఎంపీపీ,నాలుగు పర్యాయలు ఎమ్మెల్యే గా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా,తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా, ప్రజా సేవలో అత్యంత ప్రజాధారణ పొందుతున్న కొండా సురేఖ పై సోషల్ మీడియలో ట్రోల్స్ చేయడం సరికాదని,అలాంటివి ఆపాలని కోరారు.ఎన్నో రాజకీయ ఒడిదుడుకులను ,ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొని ఒక బీసీ సామాజిక వర్గం నుండి ఈ స్థాయిలో నిలబడ్డ కొండా దంపతులు అంటే ప్రజలకు ఎంతో అభిమానమని,శుభాశుభ కార్యక్రమాలకు పేద,ధనిక తారతమ్యం లేకుండా అక్క,అన్నా అని పిలిస్తే స్పందించే గుణం కొండా దంపతులదని,కొండా సురేఖ అంటే ఫైర్ బ్రాండ్ అని అన్నారు.నిత్యం ప్రజాసేవలో వుండే మంత్రి కొండా సురేఖ పై ట్రొల్స్ వెంటనే ఆపాలని ఆయన కోరారు.

## దుగ్గొండి లో అధికారుల నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ



దుగ్గొండి అక్టోబర్ 5( మేజర్ న్యూస్ ):తెలంగాణ పూల జాతర బతుకమ్మ పండుగ వేడుకలను పురస్కరించుకుని సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా దుగ్గొండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నాలుగవ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మలు బతుకమ్మ పాటలతో ఆటలాడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ. పూల జాతర బతుకమ్మ ఆడి అలసిన పిల్లలకు అమ్మకు నివేదించిన ప్రసాదం పెడతారు. ప్రసాదం అంటే పది మందితో కలిసి పంచుకునేది. రాక్షస సంహారం కోసం తొమ్మిది రోజుల పాటు పోరాడిన జగన్మాత ఆకలితో అలసిపోయి ఉంటుందనే భావనతో నాలుగో రోజు నానిన బియ్యంతో చేసిన నైవేద్యాలు సమర్పిస్తారు. బియ్యాన్ని కడిగి, నానబెట్టి, ఆ తర్వాత ఆరబెట్టి.. మెత్తని పిండిగా చేస్తారు. అందులో పాలు, చక్కెర, నెయ్యి వేసి పాలకాయల్లాగా చిన్న ఉండలుగా చేస్తారు. వీటిని పచ్చిపిండి ముద్దలని పిలుస్తారు. ఇవంటే అమ్మకు ఎంతో ప్రీతి. అందుకే నానిన బియ్యంతో చేసిన పదార్థాలు నైవేద్యం పెడతారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి,ఎంపీడీవో అరుంధతి,ఆర్ ఐరాంబాబు, ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ జయరాణి, ఏటీఎం రాజకుమార్,మహిళ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు



హనుమకొండ, అక్టోబర్ 05 ,మేజర్ న్యూస్: కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

**మున్సిపల్,రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**ప్రతి దరఖాస్తుదారునికి ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించాలి**

**ప్రతి సర్వే నంబర్ ను క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి**

**కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**





జనగామ అర్బన్, అక్టోబర్ 5 , మేజర్ న్యూస్ (సూర్య): భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మున్సిపాలిటీ కి సంబందించిన ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతం కోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని, దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు.వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమేనా (లేక) ప్రభుత్వ స్థలమా అనేది నిర్ధారించు కోవాలన్నారు.క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో,ఆర్డీఓ కార్యాలయం లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు జనగామ మున్సిపాలిటీ కి సంబందించి(12,552) అప్లికేషన్ లు వచ్చాయని, ఇందులో 144 అప్లికేషన్ లకు చెందిన సర్వే పూర్తయ్యిందని, మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ డిసెంబర్ లోగా పూర్తికావాలని సూచించారు.ఏ సర్వే నంబర్ కు ఎక్కువ అప్లికేషన్ లు ఉంటాయో అక్కడికి మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి ,పరిశీలించాల న్నారు.అలాగే ఎల్ఆర్ఎస్ కు వచ్చిన సర్వే నంబర్ లన్నీ క్రమ పద్ధతిలో ట్రాకింగ్ షీట్ ఒకటి పెట్టుకొని, ఎంత మంది దరఖాస్తుదారులు స్పందించారు, బృంద సందర్శన ఎప్పుడు అయ్యింది, పేమెంట్ అయ్యిందా? లేదా? తదితర వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆ ట్రాకింగ్ షీట్ లో నమోదు చేసుకుంటేనే ప్రతి రోజూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పర్యవేక్షణ పక్కాగా జరిగి, ఎల్ఆర్ఎస్ పూర్తవ్వడానికి దోహదపడుతుందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్, నీటిపారుదల, పంచాయతీ శాఖకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో మాజి మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**కలెక్టర్ డా.సత్య శారద**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య: వరంగల్ కలెక్టరేట్ హాలు లో శనివారం రోజున మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి (కాకా)95వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి,బడుగు బహీనవర్గాలకు ఆశ జ్యోతి గా, కార్మిక నాయకుడుగా,గొప్ప పేరున్న వారు అని అన్నారు. వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారు. వారి ఆశయ సాధన లో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ చూసే వరకు తుది శ్వాస విడువనని అనే నినాదం తో అహర్నిశలు కృషి చేసారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనారు.ప్రపంచంలో లో ఎవ్వరూ ఎక్కడ పుట్టారో అన్నది కాదు సమాజానికి వారు ఏమి చేసారు అన్నదే ముఖ్యం. అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా గుర్తించ గలుగుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీకాంత్, సూపరిండెంట్ మంజుల,కలెక్టరేట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

## కుడా వైస్ ఛైర్మెన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



**క్షేత్ర స్థాయి లో అనుమతుల మంజూరుకు పరిశీలన**

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 05, మేజర్ న్యూస్: పరిశ్రమల అభివృద్ధికి కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) చర్యలు చేపట్టనున్నట్లు కుడా వైస్ ఛైర్మెన్ , బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం కుడా పరిధి లోని కొత్త పేట ప్రాంతం లో ఇండస్ట్రియల్ జోన్ లో డెవలప్మెంట్ కొరకు అనుమతుల జారీ కోసం వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయి లో పర్యటించి అందుకు గల అవకాశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి ఏపిఓ రామా రావు జేపిఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.







## అర్హులైన ప్రతి టీచర్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో

### మూడు ఓటరు నమోదు కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగాం అర్బన్ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల కోసం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మూడు ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి కార్యాలయం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ, ఆర్ఆర్, యూనిట్ 1), మీడియా కేంద్రం (ఐడీఓసీ) లో అర్హత కలిగిన అందరు ఉపాధ్యాయ ఓటర్లు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలో ఉపాధ్యాయులందరూ వంద శాతం ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు,ఎంపీడీఓ కార్యాలయాలు, ఎంఈఓ కార్యాలయాల్లో కూడా ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా మండలాల పరిధిలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈ ఓటరు నమోదు కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



జనగామ అర్బన్, అక్టోబర్ 0 5 , మేజర్ న్యూస్: జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యూత్, స్పోర్ట్స్, టూరిజం శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీఏఓ రామారావు నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




దుగ్గొండి అక్టోబర్ 5( మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల ఆరోగ్యశ్రీ కార్డుల కోసం నిర్వహించే డిజిటల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలం మదిర పైలెట్ గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు బృంద సభ్యులకు పలు సూచనలు చేశారు. నిరుపేదలైన పేదలందరికీ డిజిటల్ కార్డు ప్రాముఖ్యత తెలుపుతూ అర్హులైన అందరూ జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సర్వే సందర్భంగా ఏవైనా సవరణలు ఉన్నట్లయితే సరిదిద్ది అర్హులకు అన్యాయం జరగకుండా జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఎంపీడీవో,తహసిల్దార్లకు సూచించారు ఈ కార్యక్రమంలో దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి తాసిల్దార్ రవిచంద్రారెడ్డి, ఆర్ ఐ రాంబాబు పరిశీలన బృందాలు అధికారులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి

### చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి



చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించాలని చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి అన్నారు. శనివారం మండలంలోని పుల్లయ్యబోడు తండ గ్రామంలో వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అంటూ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, ఇంటి చుట్టు ఉన్న పరిసరాల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే దోమలు వృద్ధి చెంది జ్వర పిడుతులు పెరుగుతున్నారని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న పాత సామాన్లు, కొబ్బరి చిప్పలు నీరు నిల్వ ఉండే ఎలాంటి వస్తువులైనా పడవేయాలని సూచించారు. గ్రామాలలో ఉన్న నీటి గుంతలు పూడ్చివేయాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలను చైతన్యం చేయాలని, గ్రామ పంచాయితీ సిబ్బంది కూడా నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సరోజ, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ భవాని, సిహెచ్ఓ భద్రయ్య, ఎంపిఓ అంబటి శ్రీధర్ రాజు, హెల్త్ సూపర్ వైజర్లు కీర్య, రామేల్, వైద్య సిబ్బంది సార్య నాయక్, కాంతి, సరిత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు




భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 01. మేజర్ న్యూస్ సూర్య : మతోన్మాది బిజెపి విధానాలను తిప్పికొట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. భూపాలపల్లి మండల సిపిఎం పార్టీ పట్టణ జోన్స్ నాల్గవ మహాసభలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య జెండా ఆవిష్కరించి ప్రారంభించారు .ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ప్రజా ప్రయోజనాలకు, దేశా అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందనీ, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు, ఆదివాసులు, కార్మికులు, పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. దేశ అభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టంచేస్తుందని, బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. యుపిఏ 2 గవర్నమెంట్ లో సిపిఎం పార్టీ కృషితో అటవీకుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని, ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని అటువంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోతలు విధిస్తూ పేద ప్రజల కడుపు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నూనెటి నరేష్, సినిమాల రవికుమార్ , ఎండి పెద్ద రజాక్, ఎండి చిన్న రజాక్, బి బిక్షపతి, ఓదెల్, విజయలక్ష్మి, రజిని, ఉష, రోజా, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

సొంత ఖర్చులతో ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రభుత్వ కళాశాలలో అనుభవంగల అధ్యాపకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





గీసుగొండ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలోనే అనుభవం గల అధ్యాపకులు ఉంటారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.కొనాయమాకల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అశోక్ రావ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తన సొంత ఖర్చులతో 2లక్షల విలువగల ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.దుస్తులను ఐకేపీ ఆద్వర్యంలో కుట్టించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల కళాశాలకు అత్యున్నత ప్రాధాన్యతను కల్పిస్తున్నారని, ప్రవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నిలుస్తున్నాయని అన్నారు.గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్,మెడికల్ సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు కలశాల లో 10 లక్షల 40వేల రూపాయలతో వేరు వేరుగా టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కలశాకు కాంపౌండ్ వాల్, క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యార్థులు,ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు.కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి,టిపిసిసిసి స్టేట్ సెక్రటరీ బీమగానీ సౌజన్య,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, నాయకులు కొండేటి కొమురా రెడ్డి,వీరగోని రాజ్ కుమార్,16వడివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుపాకి సంతోష్,కొమ్ము శ్రీకాంత్,గోనె మల్లారెడ్డి,గోదాసి చిన్న, తాటికొండ నరేందర్,దౌడు ప్రవీణ్,దౌడుబాబు,తాహసిల్దార్ రియాజుద్దిన్, సిఐ బాబూలాల్,కలశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లిలో చీకటి వసూలు రాజాలు....?



మొగుళ్ల పల్లి అక్టోబర్ 5మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్ల పల్లి మండలంలో చీకటి మాఫియా దందాగా చీకటి వసూలు రాజాలా హవా కొనసాగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు.సాయంత్రం అయితే చాలు ఎవరు అక్రమ

### దందా ఏదైనా డబ్బులు ఇస్తే సక్రమం ఇవ్వకుంటే అక్రమం

దందా నిర్వహిస్తున్నారని (స్లీపర్ సెల్స్ ) అనగా అనుచరుల వర్గాల తోటి సమాచారం సేకరించి , అడ్డాగా ఏర్పడి అది అక్రమ దందా అయితే డబ్బులు ఇవ్వమని అడుగుతూ, డబ్బులు ఇస్తే సక్రమ దందా అని పేర్కొంటూ గత కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగిస్తున్నారని మండల ప్రజలు పేర్కొన్నారు. ఒకవేళ డబ్బులు ఇవ్వని పక్షంలో ముందస్తుగా సంబంధిత శాఖ అధికారులకు ఫోన్లో బిల్అప్ ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులే లక్ష్యంగా కొనసాగుతున్నారని ప్రజలు పేర్కొన్నారు.ఇంకో విషయం ఏంటంటే ఈ పలానానే పిలిచే వ్యక్తులు ఉదయం,మధ్యాహ్నం ఉండరు, రాత్రి వేళల్లో మాత్రమే ప్రధాన కేంద్రాల్లో ఉంటూ, ఇలాంటి దందాను కొనసాగిస్తున్నారని పలువురు తెలిపారు. ఒక బాధితుని బెదిరించాలంటే నాకు ఈ అధికారి, ఆ నాయకుడు తెలుసు అని అతని ముందే ఎవరితో మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొన్నారు. ఇకనుంచైనా వారిపై దృష్టి సారించి వారి బారి నుండి ప్రజలను కాపాడాలని ముక్తకంఠంతో కోరుకుంటూన్నారు.

## దేశ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానమంత్రి కి మద్దతు ఇవ్వాలి

శాయంపేట, అక్టోబర్ 05,( సూర్య న్యూస్) : భారతదేశ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని , దేశాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని బిజెపి సభ్యత్వ ప్రబారి జి.మొగిలి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పీఎం నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని అగ్రగామీగా తీర్చిదిద్దారని అన్నారు. మోడీకి ప్రతి ఒక భారతీయుడు మద్దతుగా నిలవాలని కోరారు. కొన్ని శక్తులు దేశాన్ని ముక్కలుగా విభజించాలని చూస్తున్నాయని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత భారతీయుల పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు సత్యానారాయణ, శ్రీకాంత్, సుమన్, తిరుపతి పాల్గొన్నారు.





## అమ్మవార్లకు భక్తుల ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): దుర్గామాత అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మూడవ రోజైన శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దుర్గామాతను గాయత్రి మాత అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రి, భాష బోయిన రమ మహేందర్, సామిశెట్టి విజయ సత్యనారాయణ, కంకల రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎకో టూరిజంతో పర్యాటకులను
# ప్రకృతికి దగ్గర చేస్తుంది



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) :ఎకో టూరిజంతో పర్యాటకులను ప్రకృతికి దగ్గరగా చేయవచ్చని, పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త మార్గాలను సూచిస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం ఏటూరు నాగారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిది కి సంబంధించిన నివేదికలు ఈనెల 10వ తారీకు లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తొ కలసి ఏటూరునాగారం కు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్య ప్రాణి విభాగం ఏటూరునాగారం కు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 10 వ తారీకు వరకు పూర్తి వివరాలరో కూడిన నివేదిక సమర్పించవలసింధిగా దిశ నిర్ధేశం చేసినారు. అనంతరం ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని. ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ, పర్యాటకులను ఆకర్షించేందుకు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, పర్యావరణ హితం, సంరక్షణలో భాగంగా ఎకో టూరిజం పర్యాటక ప్రాంతాల్లో కొత్త ఆశలను నింపుతోందని,



పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని చెట్ల వృక్షాలు, జలపాతాలు, కొండలు వంటి ప్రదేశాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజం పర్యాటకులను ప్రకృతికి దగ్గర చేస్తూ, పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త మార్గాలను ప్రసరించడమే లక్ష్యంగా పని చేస్తోందని, పర్యాటకులు ఈ ప్రాంతాలలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు అవగాహనతో కూడిన పర్యటనలు చేయడం వల్ల సాంప్రదాయ జీవన విధానాలను కూడా గౌరవించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్డిఓ వజ్రారెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ఇర్రిగేషన్ ఈఈ నారాయణ, జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ జయరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల
# వెరిఫికేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య : డిఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు నిర్వహించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో





స్థానిక డైట్ కళాశాలలో జరిగిన ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తీరును కలెక్టర్ శనివారం పరిశీలించి అభ్యర్థులతో నేరుగా మాట్లాడారు. ఇందులో భాగంగా చివరి రోజు వరకు మొత్తం 720 అభ్యర్థులకు గాను 640 అభ్యర్థులు హాజరు కాగా,వారి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి,వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థుల ఫామ్స్ వెంటనే ఆన్లైన్ లో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు.

## సోమవారం జరిగే
# ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్
### డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య: సోమవారం అక్టోబర్ 7వ తేదీన కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.






# ఉప్పరపల్లిలో శరీరధాత సంస్మరణ సభ

## శరీర దానం పై అవగాహన

చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోన్ రెడ్డి ఆయిల్ రెడ్డి సెప్టెంబర్ 25 న మృతి చెందాడు. సమాజ హితం కోరి అతని కుటుంబ సభ్యులు భార్య ఉపేంద్ర, కుమారుడు రామ్మోహన్ రెడ్డిల సహకారంతో పార్థివ దేహాన్ని వైద్య విద్య నిమిత్తం ప్రభుత్వం మెడికల్ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, అనాటమీ సిబ్బందికి అదే రోజు అప్పగించారు. శనివారం మృతుడి ఇంటి వద్ద కుటుంబ సభ్యులు దశదిన కర్మకాండ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాతెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, కొత్తగా నర్సంపేటలో ఏర్పడిన ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహదానం చేసి,గొప్ప త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు శాలువాలతో సత్కరించి ప్రిన్సిపాల్ మోహన్ దాస్ జారీ చేసిన శరీర దాన సర్టిఫికెట్, అసోసియేషన్ ఇచ్చిన అభినందన పత్రం అందజేసి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.దశదిన కార్యక్రమమునకు వచ్చిన బంధు మిత్రులందరికీ నేత్ర శరీర దానం పై అవగాహన కల్పించారు.మృతుడు ఆయిల్ రెడ్డి మరణంతో శరీర దానం చేసి 100 మంది భావి డాక్టర్ల వైద్య విద్యకు తోడ్పడిన వాడైనాడని అంతేకాకుండా నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపునిచ్చినవాడైనాడని కొనియాడారు.మనమంతకూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేసి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని మృతదేహాన్ని కాలుస్తే బూడిదవుతుందని పాతి పెడితే మట్టి



అవుతుందని కావున అందరం సామాజిక బాధ్యతగా భావించి నేత్ర శరీర దానం చేసి జీవితాలను సార్ధకం చేసుకుందామని అసోసియేషన్ ప్రతినిధులు అవగాహన కల్పిస్తూ బంధుమిత్రులను కోరారు.పూర్తి వివరాలకు 8790548706 సెల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, సోదరులు రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, రాజమౌళి, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు యాదవ్, ఏ రాజేంద్రప్రసాద్, నవీన్ కుమార్, కోడళ్ళు, మనవళ్ళు, మనవరాల్లు పాల్గొన్నారు.

## బైరి శ్రీనివాస్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కాజీపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య); గ్రేటర్ వరంగల్ కాజీపేట లోని 47వ డివిజన్ భవాని నగర్ కాలని మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి శ్రీనివాస్ మరణ వార్త తెలిసి బైరి శ్రీనివాస్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చే వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, 47 డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, సిలువేరు విజయ భాస్కర్, రాజ్ కుమార్, పోగుల శ్రీనివాస్, బిక్షపతి, తిరుపతి శ్రీనివాస్, మాతంగి స్వామి, భుషపాక శ్రీనివాస్, వాసు, దార్ల రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## కారుఢీకొని వృద్ధురాలు తలకు తీవ్ర గాయాలు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్5,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన గంగారపు పద్మ అనే 70 సంవత్సరాల వృద్ధురాలు శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో కారు ఢీకొనడం జరిగింది. ఈఘటనలో వృద్ధురాలు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడిన బాధితురాలును 108 అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి హరికృష్ణ, పైలెట్ రాజన్న సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స నిర్వహిస్తూ 108 అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎంలో చేర్పించడం జరిగింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.

# రామన్న కుంట తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్

చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మెజర్ న్యూస్): మండలంలోని రామన్న కుంట తండాలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డిల ఆధ్వర్యంలో 50 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 30 లీటర్ల గుడుంబా, 1100 లీటర్ల బెల్లం పానకం, 3 చెక్కెర బస్తాలు, 10 కిలోల బెల్లం ను స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామన్నకుంట తండావాసులకు గుడుంబా తయారుచేసిన అమ్మకాలు చేపట్టిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గుడుంబా వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణ, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి ఎస్ఐ లు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.



### సామాన్యుడికి అందనంత దూరంలో

# నిత్యవసరాల ధరలు

## ఎం సిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్



చెన్నారావుపేట అక్టోబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): సామాన్యుడికి అందనంత దూరంలో నిత్యవసరాల ధరలు పెరిగాయని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉల్లి గడ్డ, అల్లం, ఎల్లిగడ్డ నిత్యవసర ధరలు సామాన్య ప్రజలకు గుదిబండగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉల్లిగడ్డ, అల్లం, ఎల్లిగడ్డ ధరలతో పాటు నిత్యవసర ధరలు జియో, ఎయిర్ టెల్ రీఛార్జి ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలతో ఆడుకుంటుందన్నారు. కార్పొరేట్ వ్యవస్థను పెంపొందించడం కోసం సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపడం సరైన పద్ధతి కాదన్నారు. అంతేకాక పేద మధ్య తరగతి ప్రజల పైన విపరీతమైన భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కిలో ఉల్లిగడ్డ రూ.100, అల్లం, ఎల్లిగడ్డ రూ. 250 నిత్యవసర ధరలను విపరీతంగా పెంచడం బాధాకరంగా ఉందని అన్నారు. దసరా పండగకు పేద ప్రజలు ఏం కొనలేని పరిస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలందరికి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు చక్కర, గోధుమలు, నూనె లాంటివి ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోపాల నవీన్ రాజును కలిసిన దసరా ఉత్సవ కమిటీ



కాశీబుగ్గ 05 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ నవీన్ రాజు రాంకీ వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి దసరా ఉత్సవాలకు సహకరించాలని కోరినారు. వెంటనే నవీన్ రాజు దసరా ఉత్సవాలు కావలసిన పనులకు మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ సహకారం తీసుకుంటూ పనులు చేపిస్తాను అని హామీ ఇచ్చారు.అదేవిధంగా దసరా ఉత్సవాలకు 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చినారు. నవీన్ రాజు కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శ్రీనివాస్, సముద్రాల పరమేష్, గణపాక సుధాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిపిఎం మండల కార్యదర్శి రజనీకాంత్



చిట్యాల, అక్టోబర్ 5 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ లో సిపిఎం మూడవ మండల మహాసభలు జరిగాయి. శనివారం మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రజనీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ గా భూక్య నవీన్, మండల కమిటీ సభ్యులు కల్పన, చింతనిప్పుల రాజమణి, శిరీష, పైడి, వినోద్ లను ఎన్నుకున్నా రు. నాపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న జిల్లా కమిటీకి, మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రు, కుమారస్వామి, సమ్మన్న, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి



## అంకుషాపూర్ లో కిరాణా షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

టేకుమట్ల అక్టోబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణిస్తూ స్వయంకృషితో ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల మండలంలోని అంకుషా పూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్ యెక్క హోల్ సేల్ కిరాణా షాప్ ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, యువత వ్యసనాలకు అలవాటు పడకుండా, సన్మార్గం లో తమకు నచ్చిన పని చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతూ తమ తల్లిదండ్రులకు కుటుంబానికి భరోసాగా నిలవాలన్నారు. ప్రజలు కూడా యువత వ్యాపారాలను ప్రోత్సహిస్తూ చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్.మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య,మోతే రాజమౌళి, వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్.యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,చిట్యాల మార్కెట్ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు,కాంగ్రెస్ నాయకులు కత్తి సంపత్.తోట



గట్టయ్య, పొలాల సరోత్తం రెడ్డి.సంగీ రవి,కొయ్యల చిరంజీవి పండుగ శీను,పెరుమాండ్ల క్రాంతి గౌడ్, అంకుశపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదేలు.నాయకులు నానవేణి రాజు.పండుగ అనిల్.పండుగ అజయ్ వైనాల యశ్వత్,కొలుగురి అనిల్,పెసర్ విగ్నేష్, తోపాటు గ్రామ శాఖ మండల నాయకులు పాల్గొన్నారు.

# మోషన్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హనుమకొండ అక్టోబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: మోషన్ కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఆధ్వర్యంలో హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్లకోండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ లో సంగీతం, సాహిత్యం, ఆటపాటలతో పాటు తెలంగాణ జీవన విధానం ఇమిడి ఉంటుందని అన్నారు. బతుకమ్మలో అనేక రంగు రంగుల పూలు, మనలోని ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా బతుకమ్మ జానపద సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అంతరించపోకుండా కాపాడవాల్సిన బాధ్యత మన అందరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కాలేజీ సిబ్బంది తాళ్లపెల్లి రమేష్ గౌడ్, అరుణ, శిల్ప, మమత,



అరుణ్, కొడారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీ కళాశాలలో ఫ్రె షర్స్ డే వేడుకలు



పరకాల, అక్టోబర్ 05, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్‌లో శనివారం ఎస్ వి కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ లిలితాదేవి హాజరైనారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఎస్వీ కళాశాలలో చదువు కున్న తాను ప్రస్తుతం డిఎంహెచ్ఓగా పని చేస్తున్నానని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరాలంటే విద్య, విజ్ఞానంతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీ కళాశాల కరెస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్ డాక్టర్ అభితేజ, డాక్టర్ అనూహ్య, వైస్ ప్రిన్సిపల్ శివాజీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగ కొనసాగుతున్న బిజెపి సభ్యత్వాలు



గోవిందరావుపేట, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని రంగాపూర్ 76వ బూతు నందు సభ్యత్వ నమోదు కార్యక్రమము జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి సమక్షంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ ఓబిసి సీనియర్ నాయకులు వలపదాసు రవిశంకర్ సమక్షంలో రంగాపూర్ బూత్ అధ్యక్షులు నానాజీ, నవీన్ ల సమక్షంలో 52 మంది బిజెపి సభ్యత్వాలు విజయవంతంగా చేర్పించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగడమే కాకుండా భారత దేశం ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం పొందడమే లక్ష్యంగా ప్రతి భారతీయుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రతి గ్రామపంచాయతీకి కేంద్ర నిధులు ప్రత్యక్షంగా రావడం. రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి నెలకు ఐదు కిలోల చొప్పున ఉచితంగా ఇస్తుంది. పీఎం కిసాన్ యోజన కింద సంవత్సరానికి 6000 ఇస్తున్నారు. వీటన్నిటి కారణంగా యూత్, వయోజనులు, ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాన్ని స్వీకరించడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ సభ్యత నమోదు స్పందన అపూర్వంగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అని అన్నారు.

# దశాబ్దాల నిరీక్షణకు పడిన తెర

**మూడు దశాబ్దాలుగా వేచి చూస్తున్న జూనియర్ అసిస్టెంట్‌లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతి**

**జీవో 134 ద్వారా 33 మంది జూనియర్ అసిస్టెంట్‌లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతి**

**మంత్రి సురేఖ చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాల స్వీకరణ**

**ఆనందభాష్పాలు రాల్చిన నూతన ఈవోలు**

**దసరా పండుగ వారం రోజుల ముందుగా వచ్చిందంటు సంతోషం**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను అణచివేసిందని ఆగ్రహం**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య : దేవాదాయ ఉద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. పదోన్నతి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన జూనియర్ అసిస్టెంట్స్ కు గ్రేడ్ 3 ఈవోలుగా దేవాదాయ శాఖ ప్రమోషన్ కల్పించింది. జీవో 134 ద్వారా మొత్తం 33 మంది జూనియర్ అసిస్టెంట్ లు ఈవోలుగా పదోన్నతి పొందటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర అణచివేతకు గురైన తమకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం లభించిందని ఉద్యోగులు భావోద్వేగానికి గురైన సన్నివేశాలకు నేడు తెలంగాణ సెక్రటేరియట్ వేదికగా నిలిచింది. తమకు దసరా పండుగ వారం రోజులు ముందుగానే వచ్చిందని వారు అమితానందాన్ని వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వీరంతా నేడు ప్రమోషన్ పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఈవోలు మంత్రివర్యులు సురేఖ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, అడిషనల్ కమిషనర్ జ్యోతి, దేవాదాయ శాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, పదోన్నతి పొందిన ఈవోలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,నేడు 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్ 3 ఈవోలుగా తన చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందివ్వడం చాలా ఆనందంగా వుందని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఒక సంతకంతో వారికి ప్రమోషన్లు కల్పించేందుకు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్స్ అనేవి సాధారణ ప్రక్రియలో భాగమనీ, అటువంటి ప్రమోషన్స్ ను కూడా చేపట్ట కుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను మానసికంగా హింసించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు, ఉద్యోగులకు సంబంధించిన ఏ సమస్యనైనా త్వరిత కాలంలోనే పరిష్కరిస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. నాడే వారికి ప్రమోషన్స్ వచ్చుంటే వారి సేవలతో దేవాదాయ శాఖ మరింత బలోపేతమయ్యేదనీ, పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభించేదని అన్నారు.ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోలుగా పలువురికి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు.కొత్త ఈవోలుగా బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులు దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి, దేవాదాయ భూములకు జీయో ట్యాగింగ్ వంటి నిర్ణయాలతో దేవాదాయ శాఖ ఆస్తులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని అన్నారు. కోర్టు కేసుల్లో వున్న దేవాలయ భూములకు విముక్తి ప్రసాదించేందుకు దేవాదాయ శాఖ లీగల్ ఆఫీసర్ ను నియమించనుందని మంత్రి తెలిపారు.



### మంత్రి ని భావోద్వేగంతో హత్తుకున్న ఈవో కూతురు

తన తండ్రి ప్రమోషన కోసం యావత్ కుటుంబం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిందని పదోన్నతి పొందిన ఎఓ ఈవో కూతురు అన్నారు. గత పదేళ్ళుగా తన తండ్రికి ఎప్పుడు ప్రమోషన్ వస్తుందా అంటూ ప్రతి రోజు అడిగేదానన్ని అన్నారు. దశాబ్దాలుగా వేచి చూస్తున్న తన తండ్రికి మీ హయాంలో ప్రమోషన్ రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందంటూ భావోద్వేగంతో మంత్రి సురేఖను హత్తుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆమెను భుజం తట్టారు. ఇక నుంచి ఆలయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున చేయాల్సిన కార్యక్రమాలను నిబద్ధతతో చేపడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు తమ జీవితంలో మరిచిపోలేని అద్భుతమైన రోజని అన్నారు.గత ప్రభుత్వంలో తాము ప్రమోషన్ల విషయంలో తీవ్ర అణచివేతకు గురయ్యామని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం లభించిందని ప్రమోషన్ పొందిన పలువురు ఈవోలు ఈ సందర్భంగా ఆనందభాష్పాలు రాల్చారు. మంత్రి సురేఖ ఆదేశాలను అనతి కాలంలోనే అమలుపరిచిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో మరణించిన ఓ ఆలయ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.



---

### మాజి ఎమ్మెల్యే ను కలిసిన దసరా ఉత్సవ కమిటీ



వరంగల్ ప్రతినిధి అక్టోబర్5 సూర్య : సద్దుల బతుకమ్మ,దసరా పండుగలను పురస్కారించుకుని కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ, దసరా వేడుకలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసం లో ఆహ్వాన పత్రిక ను అందచేసిన ఉత్సవ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ తప్పకుండా బతుకమ్మ,దసరా ఉత్సవాల కు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.దేవి మాత ఆశీస్సు లు అందరికి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాశిబుగ్గ దసరా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు ముమ్మర ఏర్పాట్లు




శాయంపేట, అక్టోబర్ 05,( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని తాళ్లకుంట చెరువు ప్రాంగణ మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ పర్వదినానికి పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అధికారుల ఆదేశాల మేరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం చెరువు శిఖరంలో మొలచిన కట్లయి మొక్కలను జెసిబి తో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించారు. ప్రాంగణంలో పెరిగిన గడ్డి పై మల్టీపర్పస్ సిబ్బందితో గడ్డి మందు పిచికారి చేయించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్మికులకు దుస్తుల పంపిణీ



చిట్యాల, అక్టోబర్ 5 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమ లాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పర్వదినం సందర్భంగా శనివారం దుస్తుల పంపిణీ జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్మికులు, కారోబార్, ఫీల్ అసిస్టెంట్లకు జత బట్టల చొప్పున పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి రవి మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సంస్థల ప్రతినిధులు లేక పోవడంతో కొంత లోటు ఏర్పడిందని, కార్మికులు సంక్షేమం కోసం సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి రాము సౌజన్యంతో బట్టలు అందించినట్లు ఆయన చెప్పారు. బతుకమ్మ, దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోలకొండ మహేష్, గోపగాని శివ, కలవేన ప్రవీణ్, పువాటి వెంకన్న, మడిపడిగా సంపత్, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, ఎలగొండ చిరంజీవి, అరెల్లి యోగానందం, రాజేందర్, నరేష్, ఎలగొండ శ్రీకాంత్, కొర్రి మైసయ్య, జన్నె రవి, కొర్రి సాంబశివుడు, జన్నె రవి, కొర్రి నర్సయ్య, పెండ్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో
## కెవిపిఎస్ జెండా ఆవిష్కరించిన పోడేటి దయాకర్



పర్వతగిరి (అక్టోబర్ 5) సూర్య న్యూస్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం పతాకాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండు న ఆత్మగౌరవం, సమానత్వం, కులం నిర్మూలన, లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 2 నుండి 7 వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు.గడచిన 26 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు, దౌర్జన్యాలు, కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరంతరం కెవిపిఎస్ పోరాడుతున్నదని, ప్రజలు ఉద్యమాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన, గ్రామాల్లో దళితులకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించడం, కరెంటు బిల్లు 200 యూనిట్లు ఉచిత కరెంటు సాధించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 సాధించిందన్నారు. కులాంతర, మతాంతర వివాహ జంటలకు 10 లక్షల నగదు కెవిపిఎస్ సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్ మునిగే కుమార్ స్వామి, దుబ్బెర సురేందర్, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం చేసిన బాల్యమిత్రులు



పర్వతగిరి (అక్టోబర్ 5 )సూర్య న్యూస్: వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో ఏడవ తరగతి 1997 బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రుడు అలుగు నూరి రాజు యొక్క తండ్రి సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాల్యమిత్రుని కుటుంబాన్ని పరామర్శించి, 8200 ఆర్థిక సాయం అందించి, మేమున్నామని మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక

# బతుకమ్మ ఉత్సవాలు





నర్సంపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ సంబరాలు అని బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్నేపల్లి శివారు ప్రముఖ విద్యా సంస్థ బిట్స్ కళాశాలలో ముందస్తుగా సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు, అధ్యాపకులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్కచోటకు చేర్చి బతుకమ్మ పాటలతో ఆడుకున్నారు. అనంతరం దసరా పండుగలో ప్రత్యేకమైన శమీ (జమ్మి) పూజ ను చేసిన అనంతరం రావణాసుర వధను చేశారు. చెడుపై మంచి విజయాన్ని ప్రతిబింబించేది దసరా అని ఛైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ హరిహరన్, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏవో సురేష్, ఫణిందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షాపింగ్ మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నెక్కొండ అక్టోబర్ 05:నెక్కొండ మండల కేంద్రంలో షాపింగ్ మార్కును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ కొంకాల సాంబయ్య సోదరుడు కొంకాల సతీష్ నెక్కొండ వైఎస్సార్ సెంటర్లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసుకున్నటువంటి స్పార్క్ మార్ట్ జనరల్ స్టోర్ ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థిక శ్రావణం సాధించినట్లయితే సమాజం సత్వర అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ,ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీల ఛైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ,ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, ఎండి ఖలీల్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్ ,ఎండి అఫ్జల్ ,గంధం సుధాకర్,, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, గడ్డం ఆనందం, కక్కెర్ల ఐలయ్య, ఈదునూరి ప్రభాకర్, ముద్రబోయిన శ్రీకాంత్ , దుర్గాల అశోక్, తాళ్లపల్లి చెన్నకేశవులు, తోపనపల్లి మాజీ సర్పంచ్ ఫకీర్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుక



**గూడూరు అక్టోబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో. విద్యార్థినీ విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి సంప్రదాయం బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాల సంస్కృతికి నిదర్శనమని తెలంగాణ ప్రజల మనోభావాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకు బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# ఈటెల రాజేందర్ కు శాలువా కప్పి సన్మానించిన బీజేపీ శ్రేణులు





తొర్రూరు అక్టోబర్05 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు శ్రేణులు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ గారు ఈరోజు మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గారిని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో తొర్రూరు లో అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ శ్రేణులు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈసన్మాన కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ , బీజేపీ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్,బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల రాజేష్, విష్ణు వర్ధన్ చారి,బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ,దాసరి మురళి పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపరిష్కారానికి పోరాటమే శరణ్యం






## ....సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు రాజన్న ప్రజా పాలనలోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి..... ....గుణగంటి రాజన్న

**నెల్లికుదురుఅక్టోబర్5 మేజర్ న్యూస్(సూర్య)** ప్రజా సమస్యల పరిష్కారానికిప ప్రభుత్వముశ్రద్ధ చూపటం లేదని పోరాటాలే శరణ్యమని సిపిఎం జిల్లాకార్యవర్గసభ్యులుగుణగంటి రాజన్న అన్నారు. శనివారం మండలంలోనినైనాల గ్రామంలోసిపిఎం గ్రామశాఖఆధ్వర్యంలోతోట నరసయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులురాజన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలనునెరవేర్చడంలో పూర్తిస్థాయిలో సఫలం కాలేదనిఅన్నారు. మహిళలకు 2500 ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని,రైతులకుఎరువులుసబ్సిడీలో ఇవ్వాలనిఅన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజా సమస్యలపై పరిష్కారం చూపాలని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతేపెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ ,నాయకులు బాబు గౌడ్,ఈసంపల్లి సైదులు, తోట నరసయ్య,రామరాజు సమ్మయ్య,బాణాల యాకయ్య,బత్తిని వెంకన్న,పుల్లయ్య, శ్రీనివాస్,పి వెంకన్న,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్త భౌతిక దేహానికి పూలమాల వేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పెద్ద వంగర అక్టోబర్ 05సూర్య మేజర్ న్యూస్** పెద్ద వంగర మండల కేంద్రానికి చెందిన సీనియర్ కార్యకర్త చిలుక ఎల్లమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుటుంబ సభ్యులు కుమారులు చిలుక తిమోజి టైటాస్ కూతురు మేరీ లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలపడం జరిగింది మరియు వారి వెంట మండల స్థాయి నాయకులు వీ రామచంద్రయ్య శర్మ శ్రీరాం సంజయ్ శ్రీరామ్ సుధీర్ దుంపల సమ్మయ్య కనుకుట్ల వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది



# పొద్దుతిరుగుడు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**- మరిపెడ వ్యవసాయ అధికారి వీరాసింగ్**

**మరిపెడ,అక్టోబర్ 05,మేజర్ న్యూస్(సూర్య):** వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు అందుబాటులో పొద్దుతిరుగుడు ఉన్నట్లు మరిపెడ వ్యవసాయ అధికారి వీరాసింగ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతుల లాభదాయ పంటల సాగుతో అధిక లాభాలు అర్జించాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సీడీతో పలు పంటల విత్తానాలు అందిస్తుందన్నారు.అందులో పొద్దుతిరుగుడు విత్తనాలను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ విత్తనాలు మరిపెడ మండల వ్యవసాయ కార్యాలయంలో ఉన్నాయని,కేవలం 20 నుంచి 30 కిట్లు మాత్రమే ఉన్నాయన్నారు.వీటి కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని కార్యాలయానికి రావాలని సూచించారు.

# సామూహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము ...

**పంచదశ వార్షిక దేవీ శరన్నవరాత్రోత్సవాలలో**

**భాగంగా 3వ రోజు కాత్యాయని దేవి రూపంలో**

**దర్శనం ఇచ్చిన దుర్గామాత...**





**కేసముద్రం,అక్టోబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):** దేవి శరన్నవరాత్రులలో భాగంగా శనివారం ఆర్యవైశ్యభవన్ నందు సామాహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము నిర్వహించారు.ఈ సందర్భంగా 96 రకాల ఓషదీ,పత్రి,రకరకాల పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో అభిషేకము నిర్వహించగా సుమారు 100 మంది దంపతులు కార్యక్రమములో పాల్గొన్నారు.శ్రీ మాతా వెల్ఫేర్ అసోసియేషన్ సహకాముతో శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యము లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామ ప్రసాద్,తాటికొండ సాగర్ , మాలె రవి,వోమ సంతోష్ ,లెంకలపెల్లి సంతోష్ , భోగోజు నాగేశ్వరాచారి, వేణుగోపాలాచారి, భోనగిరి శ్రీకాంత్,సామ ప్రకాష్,రాపోలు శ్రీనివాస్ , శ్రీ రాం చంద్రన్ , వోలం ప్రభుకిరణ్ , శ్రీ రాం కిరణ్ ,తౌనుపునూరి భాస్కర్,చిల్లంచర్ల సతీష్ , కొత్తపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ ఉంటే గెలుపు వెతుక్కుంటూ వస్తుంది



**.....ప్రిన్సిపల్ అరిగకుటి శ్రీనివాస్ రెడ్డి**

**రాష్ట్రస్థాయిలో గెలుపొందిన**

**విద్యార్థులకు ఘన సన్మానం.....**

**నెల్లికుదురుఅక్టోబర్5మేజర్ న్యూస్(సూర్య)** ప్రతిభ ఉంటే గెలుపువెతుక్కుంటూ వస్తుందని ప్రభుత్వకళాశాలప్రిన్సిపల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలోరాష్ట్రస్థాయిలో జరిగిన షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌బి2024లో గెలుపొందిన విద్యార్థులకుకళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు శాలువాలు కప్పిఘనంగా సత్కరించారు.అనంతరంశ్రీనివాస్ రెడ్డితోకలిసి కళాశాల క్రీడల ఇన్చార్జ్ సుధాకర్ మాట్లాడుతూమహబూబాబాద్ జిల్లావిద్యార్థులు రాష్ట్రస్థాయిలోబాలికల,బాలుర విభాగాలలో ద్వితీయ స్థాయిలో గెలుపొందడం హర్షనీయమని అన్నారు.గెలుపొందిన విభాగాలలోమన కళాశాల నుండిబాలికల విభాగంలోఎం అక్షిత,ఎం కల్పనఅలాగే బాలుర విభాగంలోజి అన్వేష్,జి సాగర్,ఎండి ఆశిప్ ఉండడం మన కళాశాలకుగర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్,ప్రకాష్ బాబు,కవి రాజు,సతీష్ బాబు,యాకన్న,నాగేశ్వరరావు,అనిల్,రామ్మూర్తి,మహేందర్,సుభాష్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,రఘురాం,మధర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీవిక్రమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు..



**కేసముద్రం,అక్టోబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం పార్టీ మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ధన్నసరి, అర్పనపల్లి, కేసముద్రం స్టేషన్ తో పాటు వివిధ గ్రామాల బూత్ లలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జీ గుగులోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.



**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మండల కన్వీనర్ గా గాంతి వెంకట్ రెడ్డి..**

రాష్ట్రంలో త్వరలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ గా గాంతి వెంకట రెడ్డిని నియమించినట్లు జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ, జిల్లా ఉపాధ్యక్షులు మెరిడ్డి సురేందర్,జిల్లా ఉపాధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, భువనగిరి ఉపేందర్, మండల అధికార ప్రతినిధి ఉప్పునూతల రమేష్, సింగం శెట్టి మధుకర్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ..

**కేసముద్రం,అక్టోబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):** కేసముద్రం విలేజ్ కు చెందిన వేంశెట్టి సత్యనారాయణ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం మృతుని కుటుంబ సభ్యులు నారాయణ, శ్రీను, రమేష్,కృష్ణమూర్తి, మహేష్,వేణు లను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సమ్మి గౌడ్ వెంట మాజీ సర్పంచ్ గుతుప మణి రమేష్,కీర్తి



సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,శ్రీను,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ప్రతికార్యకర్త పాల్గొనాలి

......జిల్లా ప్రధాన కార్యదర్శికాసం లక్ష్మారెడ్డి



నెల్లికుదురుఅక్టోబర్5 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుప్రతి ఒక్కరుమండల కేంద్రంలోఆదివారం జరగబోయే మహబూబాబాద్ శాసనసభ్యులుడాక్టర్ భూక్య మురళినాయక్ జన్మదినవేడుకలలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి శనివారం పిలుపునిచ్చారు.అనంతరం సూర్య ప్రతినిధి తో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలక్షేమంకోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ఎమ్మెల్యేఅనికొనియాడారు.

## ప్రజలకు అందుబాటులో ఆర్ఎంపీలు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 5 మేజర్ న్యూస్ ( సూర్య) ప్రజలకు అందుబాటులో ఆర్ఎంపీల వైద్యం అందుబాటులో ఉంటుందని ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షులు కడవెరుగు రాజకుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి నిమిషం ఏం సమస్య వచ్చినా కూడా ప్రథమ చికిత్స చేసేది ఆర్ఎంపీ వైద్యుడే అన్నారు. అనుక్షణం గ్రామాల్లో ఉన్నా ఆర్ఎంపీ వైద్యులు తిరుగుతూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా పాటుపడుతున్నారని అన్నారు. గ్రామాల్లో నిత్య వైద్య సేవకులుగా మారి ఒక ఫోన్ చేస్తే చాలు ఎక్కడున్నా వచ్చి వాలిపోయి చికిత్స అందిస్తున్నది ఆర్ఎంపిలే అన్నారు. రాత్రి పగలుఅని చూడకుండా ప్రజల ప్రాణాలే తమకు ముఖ్యమని, వాళ్ల కోసం ఆర్ఎంపీలు ఎల్లవేళలా ఉంటారన్నారు. రానున్న కాలంలో ప్రజారోగ్య లక్ష్యంగా పాటుపడతామని ఆయన తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు, 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం,









## 35 లీటర్ల నాటుసారా స్వాధీనం, ఏడుగురిపై కేసు నమోదు,

**శాయంపేట, అక్టోబర్ 05,( సూర్య న్యూస్) :** ప్రభుత్వ నిషేధిత నాటుసారా ( గుడుంబా ) స్థావరాలపైహోపరకాల సబ్ డివిజన్ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగాహోసూర్య నాయక్ తండాలో పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్, పోలీసులు శనివారం దాడులు నిర్వహించి, కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడులలో 1500 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా అక్కడే ధ్వంసం చేశారు. 35 లీటర్ల నాటుసారా, నాలుగు కిలోల బెల్లం, పటిక లభ్యం కాగా స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నాటు సారా తయారు చేస్తున్న సూర్యనాయక్ తండాకు చెందిన బానోతు శోభన్, మాలోతు రాజేందర్, జర్పుల లచ్చు, మమత, లావుడ్య జమ, శ్రీనివాస్, మాలోతు రాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం ఎసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన, విక్రయించిన పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తయారీదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని అన్నారు. నాటుసారా తయారు చేయడం వలన మద్యానికి బానిసైన ఎంతోమంది యువకులు మరణించడంతో చిన్న వయసులోనే మహిళలు వితంతువులుగా మారుతున్నారని గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నాటుసారా తయారీ మానివేసి కుటీర పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ దాడులలో పరకాల, ఆత్మకూరు, శాయంపేట, సర్కిల్ సిఐలు క్రాంతి, సంతోష్, పి. రంజిత్ రావు, ఎక్సైజ్ సీఐ లు తాతాజీ, రమేష్ చంద్ర, సబ్ డివిజన్ పరిధిలోని నలుగురు ఎస్సైలు, 40 మంది సిబ్బంది కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా గండి మురళి




**ఇనుగుర్తి, అక్టోబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య):** జాతీయ మానవ హక్కులు సామాజిక సేవ,సామాజిక న్యాయం ఫర్ చెంజ్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఇనుగుర్తి మండలంలోని లక్ష్మిపురం గ్రామానికి చెందిన గండి మురళిని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ అందజేశారు.ఈ సందర్భంగా గండి మురళి మాట్లాడుతూ సంస్థ తరుపున విద్య వైద్యం ఆరోగ్యం వంటి పలు సమస్యలపై స్పందించి విద్యార్థులకు, ప్రజలకు న్యాయం చేస్తానని అదేవిధంగా నాకు ఈ అవకాశం కల్పించిన అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ మరియు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నాగార్జున స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.




శాయంపేట, అక్టోబర్ 05,( సూర్య న్యూస్) : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్లో శనివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, కోలాటాలతోహేతుకమ్మ ఆటలు ఆడి, పాటలు పాడారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతి సిహెచ్. సిరి, ద్వితీయ బహుమతి పల్లెబోయిన ఆశ్రిత, తృతీయ బహుమతి పరుపాటి తన్మయ గెలుచుకోగా, కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ దినేష్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రజని, శైలజ, మానస, నాలి, కోమల, వనజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దుర్గమాత ఆశీస్సులు అందరికీ లభించాలి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



దుగ్గొండిఅక్టోబర్ 5 (మేజర్ న్యూస్ ):దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నపూర్ణాదేవి ని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. నాచినపల్లి గ్రామంలో వారాహి యూత్ ఏర్పాటు చేసినటువంటి మండపానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విచ్చేసి దుర్గాదేవి ఆశీర్వాదం తీసుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవి ఆశీస్సులు అందరికి లభించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 05, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల నలంద జూనియర్ కళాశాల పారామెడికల్ కళాశాలల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమం కళాశాల డైరెక్టర్ డోలి సాధన ఆధ్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బతుకమ్మ పండుగ పాత్ర చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర సాధనకు ఈ యొక్క వేడుక చాలా ఉపయోగపడిందని ప్రసంగించారు కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పూలతో దేవుని పూజిస్తాం కానీ ఆ పూలనే దేవుడుగా భావించి పూజించే ఒక గొప్ప సంస్కృతి సాంప్రదాయం అది తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ ప్రజలకు సొంతం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కె ప్రసాద్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల శ్రీపాల్ రెడ్డి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శంకర్ కృష్ణారావు సిహెచ్ ప్రసాద్ రేణుక రమేష్ ఉప్పలయ్య గౌస్ పాషా %ూ%.ప్రసాద్ రాజు నరేష్ ముత్తయ్య బిక్షపతి రమేష్ సన్నీ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు కార్యక్రమం చివర్లో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

# ప్రభుత్వం వెంటనే మా డిమాండ్లను నెరవేర్చకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం కామల్ల ఐలయ్య




కాజీపేట అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య) భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హనుమకొండ జిల్లా ఆరవ మహాసభ సందర్భంగా కాజీపేట మండలం మడికొండ గ్రామంలో గల కరిష్మా గార్డెన్స్ లో సభ నిర్వహించడమైనది ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలయ్య మాట్లాడుతూ అనేక ఉద్యమాలు చేసి 1996 చట్టాన్ని సాధించుకుంది. కానీ, చట్టం వచ్చినంత మాత్రాన కార్మికులు అభివృద్ధి చెందుతారని అనుకోవద్దు. సంక్షేమ పథకాలు ప్రతి కార్మికుడికి అందాలంటే భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం ఉద్యమ సంఘం ద్వారా నిరంతరం, నిర్విరామంగా పోరాటాలు చేయాలి అని, మన సంఘం గత 20 సంllరాల నుండి పోరాటం చేస్తూనే ఉంది. కనుక మన సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేసినప్పుడే ప్రతి కార్మికునికి రక్షణ కవచంగా ఉంటుంది. అందుకే భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ను మనమే అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు. తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డ్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలి. బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులు దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరుకుంటున్నాము. ప్రభుత్వం హడావుడిగా టెండర్లను పిలిచి వెల్ఫేర్ బోర్డు నిధులను ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టే ఆలోచనలను విరమించుకోవాలని, 1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించాలి మరియు వెల్ఫేర్ బోర్డ్లో భవన నిర్మాణ కార్మికుడిని చైర్మన్ ను నియమించాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాము. అంతేకాకుండా కార్మికునికి జీవిత కాలం లేబర్ కార్డు కొనసాగించాలి,




పనిముట్లు కొనుగోలుకు ప్రతి కార్మికునికి రూll 10,00,000/- లోన్ ఇవ్వాలి, 50 సంఎరాలు నిండిన ప్రతి కార్మికునికి నెలకు రూll 5,000/- పెన్షన్ ఇవ్వాలి, ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి, ప్రతి కార్మికునికి గత ప్రభుత్వం బైకులు ఇస్తానని నిండు అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగినది. కానీ, అది ఇప్పటికీ నెరవేరలేదు. కనీసం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కార్మికులను గుర్తించి ప్రతి ఒక్క కార్మికునికి బైకులు ఇవ్వాలి. అదే విధంగా మా డిమాండ్స్ నెరవేర్చేంత వరకు పోరాటం ఆగదు. అవసరమైతే హైదరాబాద్ నడి బొడ్డున లక్షలాది కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శమశక్తి అవార్డు గ్రహీత మహామేస్త్రి అవార్డు గ్రహీత భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రామిక రత్న అవార్డు గ్రహీత మూల వీర నరసింహులు, కార్మిక రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎస్ కే అలీ, ఉప సాయికుమార్, తాటికొండ మధు, ప్రధాన కార్యదర్శి వేములకొండ సంపత్, జిల్లా ఇన్చార్జ్ పంకెర్ల కుమారస్వామి, జనగామ జిల్లా అధ్యక్షులు యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీముద్దీన్, కోర్టుకు రాత్రి జిల్లా కోశాధికారి వల్లపు అంకము రావు, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరం రాజేందర్ భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఆరోగ్య డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్..







మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 05, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డ్రా, ముల్లంగి జ్యోతి రెడ్డి, అన్వేష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య డయాగ్నస్టిక్స్ సెంటర్ శనివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ , డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముల్లంగి జ్యోతి రెడ్డి అవినాష్ రెడ్డి ప్రజలకు ఇబ్బంది కాకుండా దూర ప్రాంతాలకు వెళ్లకుండా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 24 గంటల సౌకర్యం కల్పిస్తూ అన్ని రకాల మెడికల్ టెస్టులు చేసే విధంగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య డయాగ్నస్టిక్స్ టెస్ట్ సెంటర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు పలు వార్డుల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అభిమాన నాయకుడి కోసం అశేష జనం











**- కంటతడి పెట్టిన డోర్నకల్**

**- నూకల చివరి చూపునకు తరలివచ్చిన అభిమానులు, ప్రముఖులు**

**- స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు**

మరిపెడ,అక్టోబరు 5,మేజర్ న్యూస్(సూర్య):45 ఏళ్ల పాటు ఏ పదవి లేక పోయిన నమ్మిన సిద్దాంతం కోసం ప్రజల పక్షాన ఉంటూ అలుపెరుగని పోరాటం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి అంత్యక్రియలు శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయాగూడెం ఏరువాకలో అశేష జనం అశ్రునయనాల మధ్య ముగిశాయి.ఆయన కడసారి చూపునకు నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాలోని అభిమానులు తరలివచ్చారు.

మహబూబాబాద్ జిల్లాలో తనదైన మార్క్ చూపించిన ప్రజానేత కోసం రెండు నియోజకవర్గాల నుంచి ఆయన అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో ఏరువాక జనసంద్రంగా మారింది. సుమారు 15వేలకు పైగా జనం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

**తరలివచ్చిన అన్ని రంగాల ప్రముఖులు**

నూకల అంత్యక్రియలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు,రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు. ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్,జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి,పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యేలు రేవురి ప్రకాష్ రెడ్డి,కడియం శ్రీహరి,కోరం కనకయ్య,మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్,మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, డీసీసీ మహబూబాబాద్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,టీజీఐడీసీ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,బండి వెంకట్ రెడ్డి,పానుగోతు రాంలాల్,కాలం రవీందర్ రెడ్డి,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ శంకర్ నాయక్, గాదరి కిషోర్,ఆరూరి రమేష్, బసవరాజ్ సారయ్య,మాజీ ఎంపీలు మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు,జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డీఎస్ రవిచంద్ర,రామడుగు అచ్యుత రావు,ఆయూబ్ పాషా,గుగులోత్ వెంకన్న,పరకాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న,కుడితి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మునిసిపల్ చైర్మెన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి,మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు,మాజీ జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్,డోర్నకల్ మునిసిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న,వైస్ చైర్మెన్ కోటిలింగం,సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి,జిల్లా సభ్యులు అబ్దుల్ రషీద్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామసంజీవరావు,బీసీ జిల్లా నేత బండారి వెంకట్రమణ, తప్పెట్ల వీరన్న,సీపీఐ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న,సుర్ణపు సోమయ్య,అలువాల వీరయ్య,ఆకుల రాజు, మండల కార్యదర్శి దుండి వీరన్న,సభ్యుడు కొండ ఉప్పలయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధసిరి రవి, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా,మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా, ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్, బీఆర్ఎస్,టీడీపీ నాయకులు,తదితరులు ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించారు



# దర్గా కాజీపేటలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి



కాజీపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల పరిధిలోని దర్గా కాజీపేట ఏరియా కూడలిలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కాజీపేట సబ్ డివిజనల్ ఫోర్స్ దర్గా కాజీపేట వద్ద నలుగురు ఇన్స్పెక్టర్లు, ఆరు గురు సబ్ ఇన్స్పెక్టర్లు, 40 మంది సబ్‌డివిజన్ ఫోర్స్ తో కాజీపేట ఏసిపి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. విస్తృత తనిఖీలు నిర్వహించిన సిబ్బందికి ఐ ఎం ఎఫ్ ఎల్ 3600 విలువ గల 24 కింగ్ ఫిషర్ లైట్ బీర్లు, 3200 విలువ గల 40 ఆఫీసర్స్ ఛాయిస్, 90 ఎం.ఎల్ బాటిల్స్, 25 క్వాటర్ బాటిల్స్, 900 రూపాయల విలువ గల ఐదు ఇంపీరియల్ బ్లూ క్వాటర్ బాటిల్స్ మొత్తం విలువ10 వేల 450 రూపాయలు, మరొకరి దగ్గర ఆఫీసర్స్ ఛాయిస్ 7200 విలువగల 90 ఎం.ఎల్ ఆఫీసర్స్ ఛాయిస్, 90 బాటిల్స్‌డౌన్ టౌన్ (క్వార్టర్) బాటిల్స్ లభించాయి. మొత్తం విలువ 12,150 రూపాయలు. వాహనాలు తనిఖీ చేస్తుండగా గుట్కా, పొగాకు ఉత్పత్తులు లభించాయి. వీటితోపాటు వారి వాహనాలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీల కార్యక్రమం ముగిసిన తర్వాత కాజీపేట ఏసిపి ప్రజలకు డ్రగ్స్, సైబర్ మోసాలు, డయల్ 100పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అన్నపూర్ణ మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు





కాజీపేట అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట విష్ణుపురి శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా నేడు మూడవ రోజు అన్నపూర్ణ మాతగా దర్శమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక లలిత పారాయణం దేవి పారాయణం పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమ పూజలు విశేష రీతుల్లో పూజలు మూలమంత్ర హెూమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఝూన్సీ రెడ్డి నీ పరామర్శించిన వెం నరేందర్ రెడ్డి



తొర్రూరు అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) పాల కుర్తీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో గత కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహా ధారు వేం నరేందర్ రెడ్డి అపోలో హాస్పిటల్ కు వెళ్లి ఝూన్సీ రాజేందర్ రెడ్డి నీ పరామర్శించి వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని,వైద్యులను కోరినారు ఝూన్సీ రెడ్డి త్వరగా కోలు కోని ప్రజా సేవ లో పాలు పంచు కోవాలని ఖికోరారు.